18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 9 డిసెంబర్ 2024
పేజీలు : 8

# జల్‌పల్లిలో చెరువు సుందరీకరణ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08):ప్రజా పాలన విజ యోత్స వాలలో భాగంగా ఆదివారం మున్సిపల్ అధికారులు జల్ పల్లి పెద్ద చెరువు సమీపంలో ఉన్న చెత్తను తొలగించి, సుందరీ కరణ పనులను చేపట్టారు. చెరువు సమీపంలో ఉన్న చెత్త, వ్యర్థాలను చెరువులో కలవకుండా మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ ఆదేశాల మేరకు మిగతా 2లో

# విద్యతో పాటు క్రీడల పట్ల యువత ఆసక్తి చూపాలి

## మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



జిల్లేడ్ చౌదరిగూడెం, డిసెంబర్ 8, (మేజర్ న్యూస్): నేటి యువత విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలపట్ల నైపున్యత ఉన్న క్రీడాకారులను వెలుగులోకి తిసుకరావడానికి గ్రామీణ క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయని గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించాలని గ్రామీణ క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేస్థానాని పేర్కొన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా, జిల్లేడ్ చౌదరిగూడెం మండల కేంద్రంలో స్థానికుల సహకారంతో నిర్వహిస్తున్న చౌదరిగూడ ప్రీమియం లీగ్ సీజన్-5 క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. మిగతా 2లో



# 10న షెడ్యూల్ కులాల వర్గీకరణపై కమిషన్ విచారణ

- రంగారెడ్డి కలెక్టరేట్‌లో అభ్యంతరాల స్వీకరణ
- మేడ్చల్ జిల్లా వాసులు అభ్యంతరాలను దాఖలు చేసుకోవచ్చు
- కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08): షెడ్యూల్డ్ కులాలు, ఉప - కులాల వర్గీకరణపై వివర ణాత్మక అధ్యయనాన్ని నిర్వహించడం కోసం విచారణ కమిషన్ డా: జస్టిస్ షమీమ్ అక్టర్ (మాజీ హైకోర్టు న్యాయమూర్తి ) ఈ నెల10న ఉదయం 10:30 గంటలకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ (కొంగర్ కలాన్ )కు రానున్నారని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. ఈ విషయం పై ఆయన అభ్యంతరాలు, ఫిర్యా దులు ఏమైనా ఉంటే స్వీకరి స్తారన్నారు. కలెక్టర్ గౌతం ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేస్తూ, కమిషన్ ఈ నెల 10న షెడ్యూల్డ్ కులాల రిజర్వ్ కేటగిరీలోని ఉప-కులాల వర్గీకరణపై వివిధ వర్గాల వారి నుండి వచ్చే వినతులను, అభ్యంతరాలను స్వీకరించి, కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్, 1952 (కేంద్ర చట్టం 60 ఆఫ్ 1952) కింద రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారస్ చేస్తారన్నారు. మేడ్చల్ జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్టయితే కమిషన్ కు సమర్పించు కోవచ్చని కలెక్టర్ గౌతం సూచించారు.

# కొడుకుని తోసి.. బావిలో దూకి తల్లి ఆత్మహత్య

- గ్రామస్తుల.. అగ్నిమాపక సిబ్బంది సాయంతో మృతదేహాలను వెలికి తీత
- మృత్యురాలి తల్లి కములమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు
- ఆత్మహత్యకు గల కారణాలు వెలికితీస్తున్న పోలీసులు



మృతి చెందిన తల్లి అరుంధతి కొడుకు రుత్విక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08): ఓ తల్లీ తన కుమారుడితో సహా వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వికారాబాద్ జిల్లాలోని నవాబ్ పేట్ మండలం గేట్ వనంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గేట్ వనం పల్లికి చెందిన గుల్ల అరుంధకి ఇద్దరు పిల్లలు ప్రజ్వల (10) రుత్విక్ (8) శనివారం పాఠశాలకు వెళ్లకుండా ఇంటి దగ్గరే ఉన్నారు. ఎవరో తెలియని వ్యక్తి ఫోన్ చేయగా ఏడుస్తూ మిగతా 2లో



సీఐకి వివరాలు వెల్లడిస్తున్న మృతురాలి ప్రజ్వల కూతురు

# కల్వకుర్తి అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చర్చకు సిద్ధమా

- గత ప్రభుత్వం విద్య వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేసింది
- ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు కల్పించాం
- 125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు
- నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం, ప్రతిపక్షాల మాటలు ప్రజలు నమ్మొద్దు
- బిఆర్ఎస్ వ్యవహార శైలి నచ్చకే పార్టీ మారాను
- ఐదు యేండ్లలో మాజీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి సవాల్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 08): పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణలో విద్య, వైద్యరంగాలు నిర్లక్ష్యానికి గురై పేదప్రజలు ప్రభుత్వం వైద్యం అందుబాటులో లేక అనేక ఇబ్బందులకు గురైనట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ప్రజలకిచ్చిన హామిలను అమలుచేస్తూ అన్నివర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్ ఫంక్షన్‌హాల్లో ఆదివారం ప్రజా పాలన విజయోత్సవాల ఇంచార్జ్ వెదిరే యోగేశ్వర్ రెడ్డి, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి ప్రజలకు చెప్పుకోవడం కొరకే ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పదేండ్ల పాలనలో 8లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మిగిల్చినట్లు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకిచ్చిన 2లక్షల రూపాయల లోపు రుణమాఫీని పకడ్బందీగా అమలుచేసినట్లు తెలిపారు. మిగతా 2లో

# విద్యతో పాటు క్రీడల పట్ల యువత ఆసక్తి చూపాలి



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తు గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తేవడం కోసం గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ క్రీడాకారులలో ఉన్న నైపుణ్యతను పెంపొందించేందుకు ఉమ్మడి కొందుర్గు మండలంలో క్రీడా ప్రాంగణం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న గ్రామీణ క్రీడాకారుల కోసం గ్రామాలలో నిర్వహిస్తున్న ఆటల పోటీలలో పాల్గొని తమ నైపుణ్యతను చాటుకొవాలని పేర్కొన్నారు. క్రీడలవలల శారీరక ద్రుడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కల్పిస్తాయని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువకులందరూ వ్యసనాలకు బానిసలు కాకుండా విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. చౌదరిగూడెం మండల కేంద్రంలో ప్రతి సంత్సరం క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించి వివిధ గ్రామాల నుండి క్రీడాకారులు టోర్నమేంట్ లో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులను ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈ కార్యక్రమలో కొందుర్గు పీఏసిఎస్ చైర్మన్ చిట్టెం దామోదర్ రెడ్డి, షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు చిల్ల రాజు, ఒబిసి సెల్ కన్వినర్ నాయినోనిపల్లి చంద్ర శేఖర్, ఎజాజ్ అలీ, ఎదిర మాజీ సర్పంచ్ రాపోల్ బాల్ రాజ్, కాస్లాబాద్ మాజీ సర్పంచ్ గోపాల్, వీరన్నపేట సలీం, పద్మారం మాజీ సర్పంచ్ చేనిగారి లక్ష్మి సుధా నర్సిములు, మండల ఎస్సి సెల్ నాయకులు ఎర్రగడ్డ అశోక్, మాజీ వైస్ ఎంపిపి బోడంపాటి చంద్రబాబు, జిల్లేడ్ కాంగ్రెస్ నాయకులు బెక్కెం శశిదర్, మాసుల సత్తయ్య, బాలయ్య, యాదయ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్ నర్సిహ్మా రెడ్డి, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు చందు నాయక్, వనంపల్లి గోపాల్ రెడ్డి, వనంపల్లి మల్లయ్య, పెద్ద ఎల్కిచెర్ల హస్సన్ అలీ, ఎండి అన్వర్, కావలి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చర్చకు సిద్ధమా

**మొదటిపేజీ తరువాయి...** కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అసత్యప్రచారాలకు ఒడిగడుతున్నారని, 2014లో జైపాల్‌యాదవ్ ఎమ్మెల్యేగా లేనప్పుడు తలకొండపల్లి– కడ్తాల్ డబుల్‌రోడ్డుకు 22కోట్ల రూపాయల నిధులు తెచ్చానని చెప్పుకోవడం వింతగా వుందని, మక్తమాధారం నుండి షాద్‌నగర్ వరకు 24కోట్ల రూపాయలు సైతం తెచ్చానని , ఆమనగల్లు ప్రభుతాఇ్వసుపత్రి నూతన భవనాన్ని తాను మంజూరుచేయించినట్లు ఆయన గొప్పలు చెప్పుకుంటున్నాడని కసిరెడ్డి విమర్శించారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలో ఒక కుటుంబమే లాభపడిందని, తమ ఏడాది పాలనలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ప్రభుత్వ పథకాలు దక్కించుకుంటున్నట్లు చెప్పారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ భూ నిర్వాసిత రైతులకు పరిహారం అందజేయడంలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానం నచ్చకే తాను ఆ పార్టీని వీడినట్లు కసిరెడ్డి వివరించారు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని ఆనాడు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇస్తే అధికారాన్ని కైవసం చేసుకున్న కెసిఆర్ నిర్బంధాలు, నిరంకుశ విధానాలతో దోపిడీకి తెరలేపారని ఎమ్మెల్యే మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకొని ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా చేసిన అభివృద్ధిని చెప్పుకోవడం జరుగుతుందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం లో దాదాపు వేలకోట్ల రూపాయలు బిటి రోడ్లు సిసి రోడ్లను మంజూరు చేయించామనీ ఎమ్మెల్యే గుర్తు చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామ పరిసరాల్లో 125 కోట్ల రూపాయల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను మంజూరు చేయించడం జరిగిందని, తొందరలోనే భూమిపూజ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 55వేల ప్రభుత్వాల ఉద్యోగాలను భర్తీచేసినట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలు అమలు చేశామని మిగతా గ్యారెంటీ కూడా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని తప్పకుండా నెరవేరుస్తామని ఆయన చెప్పారు.ఎమ్మెల్యేగా యేడాది పదవీకాలం పూర్తిచేసుకున్న తన హాయంలో జరిగిన అభివృద్ధికి, మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన గుర్కా జైపాల్‌యాదవ్ హాయంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ఆయన జైపాల్‌యాదవ్‌కు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో ఆమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా, సింగిల్‌విండో డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, జెల్ల రమేష్‌గౌడ్, కండే పాండురంగయ్య, మిట్టపల్లి అంజయ్య, అజీమ్, కెవిఎన్‌ఆర్ సేవాదళం అధ్యక్షులు మెకానిక్ బాబా, కాంగ్రెస్ నాయకులు ఎం.ఏ ఖలీల్, కాన్గుల దశరథం కాలె మల్లయ్య, పరమేష్, పాండు, అజీమ్ అలీమ్, నాజర్, కృష్ణ, మోహన్‌రెడ్డి, చేగూరి వెంకటేష్, ఖాదర్, శేఖర్‌గౌడ్, సురేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి స్థానం కల్పించాలి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(డిసెంబర్ 08): రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి స్థానం కల్పించాలని సామాజిక కార్యకర్తలు కూరపాటు నరసింహా రాజు, సరికొండ రుషికేశ్వర్ రాజు లు అన్నారు. ఆదివారం ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి లను వారు మర్యాదపూర్వకంగా కలిసి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కూరపాటి నరసింహా రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన విజయవంతంగా సంవత్సర కాలం ముగించుకున్న సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం వరకు చేపట్టిన 84 కిలోమీటర్ల పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.అదే విధంగా మ్యాంచేస్టర్ పాఠశాల లో చదువుతున్నా కూరపాటి సూర్య తేజ్, కూరపాటి ధరణి తేజ్ లు ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం సేకరించిన లక్ష నూటపదహారు రూపాయలను త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేస్తామని తెలిపారు

## టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన యువజన కాంగ్రెస్ నేతలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 08) : ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన షాద్‌నగర్ యువజన కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి శాలువాతో సన్మానించారు. ఆదివారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా టీపీసీసీ అధ్యక్షుడిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాని అండగా ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నేతలకు దిశానిర్దేశం చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని, కాంగ్రెస్ పార్టీకి యువ నాయకుల అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజలకు వివరించాలని, తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్ మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో దినదినాభివృద్ధి చెందుతుందని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన వారిలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల శ్రీనాథ్, అసెంబ్లీ అధ్యక్షుడు పులిమామిడి రాజేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు సాయి వంశీ, నాయకులు వంశీ గౌడ్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, నవీన్, అజయ్, రాహుల్, ప్రవీణ్ కుమార్, లడ్డు, సాయి, శ్రీను, వేణు, కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

# జల్‌పల్లిలో చెరువు సుందరీకరణ



**మొదటిపేజీ తరువాయి...** ఎన్విరాల్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, సూపర్వైజర్ బి కుమార్ సిబ్బందితో కలిసి జల్ పల్లి పెద్ద చెరువు సమీపంలో చెత్తను తొలగించి చెరువులో చెత్త, వ్యర్థాలు కలవకుండా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత కొన్ని రోజులుగా జల్ పల్లి చెరువు సమీపంలో స్థానిక కాలనీ ప్రజలు చెరువు సమీపంలో చెత్త, వ్యర్థాలను వేయడంతో చెరువులో చెత్త, వ్యర్థాలు చేరి నీరు కలుషితమవుతున్నాయని స్థానికుల ఫిర్యాదులతో ప్రజా పాలన విజయోత్సలలో భాగంగా సుందరీకరణ పనులు చేపట్టినట్టు తెలిపారు. ప్రజలు చెత్తను రోడ్లపై చెరువు సమీపంలో వేయొద్దని, చెత్త ఆటోజూ ట్రాలీలోని వేయాలని ప్రజలకు సూచించారు. ప్రజలు చెత్తను చెత్త ట్రాలీలోనే వేయాలని, రోడ్లపై, చెరువు సమీపంలో చెత్తను వేస్తే వారిపై చర్యలు తీసుకొని,జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొడుకుని తోసి.. బావిలో దూకి తల్లి ఆత్మహత్య

**మొదటిపేజీ తరువాయి...** మా అమ్మ అరుంధ నన్ను మా తమ్ముడిని తీసుకొని బయటకి వెళ్దామని గ్రామానికి సమీపంలో ఓ వ్యవసాయ పొలంలో ఉన్న బావిలో మా తమ్ముడిని పడవేసి,నన్ను తోసివేసేందుకు ప్రయత్నించగా నేను భయపడి పారిపోయానని,అమ్మ కూడా బావిలో దూకిందని వెంటనే నేను ఏడుస్తూ ఇంటికి వెళ్లి మా గ్రామస్తులకు తెలిపానని మృత్యుర్యాలి కూతురు ప్రజ్వాల నవాబుపేట ఎస్ఐ అరుణ్ కుమార్‌తో చెప్పడం జరిగింది. గ్రామస్తులు వచ్చి చూడగా వ్యవసాయ బావిలో విగత జీవిగా మృత్యురాలు అరుంధ కనిపించారు. కుమారుడు రుత్విక్ ఆనవాళ్లు కనిపించకపోవడంతో అగ్నిమాపక సిబ్బంది సహాయంతో నీటిని తొలగించి బాలుడి మృతదేహాన్ని బయటకి తీశారు. ఇట్టి ఘటనపై మృత్యురాలు తల్లి చంద్రయన్ పల్లి కమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

# చిత్త శుద్ధితో పనిచేయాలి అనుకున్నప్పుడు ఎన్ని అడ్డంకులు ఎదురైన ముందుకు సాగాలి – నల్ల మల్లారెడ్డి

**● దివ్యానగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పబ్బత్ రెడ్డి సంపత్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక**

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 08) : చిత్త శుద్ధితో పనిచేయాలి అనుకున్నప్పుడు ఎన్ని అడ్డంకులు అవమాలు ఎదురైన ముందుకు సాగినప్పడే అనుకున్న లక్ష్యం చేరుకుంటామని దివ్యానగర్ ప్లాట్ అండ్ హౌస్ ఓనర్స్ అసోసియేషన్ తాజా మాజీ అధ్యక్షుడు నల్ల మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కాచవాని సింగారం దివ్యానగర్‌లోని పార్కులో జరిగిన దివ్యానగర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ 26 ఏళ్ళుగా దివ్యానగర్ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని, ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని ఇన్నాళ్ళు ముందుకు సాగామని, అదే స్ఫూర్తితో నూతన కార్యవర్గం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. దివ్యానగర్ అసోసియేషన్ బాధ్యతల నుండి తప్పుకుంటున్నానని, విద్యా రంగంలో ప్రధానంగా పునాదిలోనే భాషా నైపుణ్యత కొరవడుతున్నదని, దానికి అక్షరాభ్యాస్ ద్వారా మార్పుకోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గం సభ్యులను సన్మానించారు.


సమావేశంలో మాట్లాడుతున్న నల్ల మల్లారెడ్డి

**దివ్యానగర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పి.సంపత్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక**

దివ్యానగర్ ప్లాట్ అండ్ హౌస్ ఓనర్స్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా పబ్బత్ రెడ్డి సంపత్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బుషిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మంద ఇస్సాక్ ఏసురత్నం, సహాయ కార్యదర్శిగా రామిరెడ్డి రామచంద్రారెడ్డి, కోశాధికారిగా సిరికొండ సర్సయ్య, కార్యవర్గం సభ్యులుగా ఎల్.సంజీవరెడ్డి, భూపతి శ్రీనివాస్‌రెడ్డి, ఏ.కృష్ణారెడ్డి, యనగండుల రమేష్, ఉమేష్ నైని ఎన్నుకున్నారు. ఈ మేరకు కార్యావర్గం సభ్యులతో నల్ల మల్లారెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అధ్యక్షుడు సంపత్ రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ ఐక్యతతో నల్ల మల్లారెడ్డి బాటలో ముందుకు సాగుతూ దివ్యానగర్‌ను మరింత అభివృద్ధి చేసే విధంగా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల డైరెక్టర్లు దివ్యా నల్ల, స్నేహా నల్ల, అసోసియేషన్ సభ్యులు, మాజీ కార్యవర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న నూతన కార్యవర్గం సభ్యులు.

# సెల్ టవర్ ఎక్కి అల్చల్ చేసిన ఆటో డ్రైవర్

**● భార్య కాపురంకు రావడం లేదని ఆత్మహత్య యత్నం**



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 08): భార్య కాపురం కు రావడంలేదు అని సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటా అని ఒక యువకుడు హల్చల్ చేశాడు. ఈ సంఘటన ఆదివారం నాడు తాండూరు మున్సిపల్ పరిధిలోని పాత తాండూరులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తాండూరు సెగ్మెంట్‌లోని బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామానికి చెందిన ఆంజనేయులు ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. గత కొన్నేళ్ల క్రితం లక్ష్మి అనే మహిళ తో వివాహం జరిగింది. వీరికి ఒక్క అమ్మాయి అబ్బాయి ఉన్నారు. వీరి మధ్యలో గొడవలు రావడంతో భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది. దీంతో మనస్థాపం చెందిన అంజనేయులు తమ గ్రామం నుండి తాండూరు చేరుకొని పురుగుల మందు సేవించి టవర్ ఎక్కి అల్చల్ చేసాడు. స్థానికులు పోలీస్ లకు పిర్యాదు చేయడంతో పోలీస్ లు రంగ ప్రవేశం చేసి ఎట్టకేలకు టవర్ నుండి కిందికి దింపి కౌన్సిలింగ్ ఇచ్చారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**● కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు అభివృద్ధి**

**● బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నల్లరాజు ముదిరాజ్**


చెక్కును అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 08): దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందారు. బోయిని శ్రీనివాస్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అయినాపూర్ ఆశన్న గౌడ్ కోరిక మేరకు వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్ తో వచ్చిన రూ.34,000 వేల చెక్కును ఈడిగి ఆశన్న గౌడ్ బాధితుడికి అందజేసినట్టు బీసీ జాతీయ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నల్లరాజు ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు, బోయిని రఘు, బుసని వెంకటయ్య, నర్సప్పోల్ల అంజిలయ్య, సాకలి అంజిలయ్య, పిల్లి అంజిలయ్య, సైదుపల్లి అంజిలయ్య, కుమ్మరి దస్తయ్య, మేకల భీమయ్య, పిట్ల చిన్న నర్సింలు, బుసని వెంకటయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకశీల నగర్ ప్లాట్ ఓనర్స్ కళ నెరవేరే సమయం దగ్గరలో ఉంది

**● అసోసియేషన్ నాయకులు**


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ సభ్యులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 08) : ఏళ్ళ తరబడి ఏకశీల నగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ నిరంతరాయంగా చేస్తున్న పోరాటాలతోనే పలు కేసులను ఎదుర్కొని నేడు మన ప్లాట్లలో ఇండ్లు కట్టుకోవడమే మిగిలిందని అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్యాల్ రావ్, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి చెరుకు శివారెడ్డి, అడ్వకేట్ జుబేర్ అక్రమ్‌లు అన్నారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెముల పరధిలోని ఏకశీల నగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద అదివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సదర్ బిల్డర్ ప్లాట్ల యజమానులను బెదిరించి ఇట్టి భూమి తనదే నని కోర్టులలో కేసులు వేస్తు వస్తుంటే వాటికి దీటుగా అసోసియేషన్ ముందుకు సాగుతుందని, యజమానులు భయపడాల్సిన అవసరం లేదని, అన్ని కేసులు ఎదుర్కొని చివరి దశలో ఉన్నామని, ఇప్పుడు పోలీసు ప్రొటక్షన్ తీసుకొని ఇండ్లు నిర్మించుకోవడమే తరువాయి అని తెలిపారు. సదర్ బిల్డర్ అసోసియేషన్ సభ్యులను బెదిరించి పోరాటాన్ని నిరుగార్చే విధంగా ప్రయత్నాలు సాగిస్తున్నారని, ఇలాంటి వాటికి తలవంచకుండా మరింత ఐక్యతతో పోరాటం సాగించాల్సిన అవసరం ఎంతైన ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ముత్తారెడ్డి, శ్రీనివాస్ చారీ, బాలరాజు, ధర్మేందర్, ప్లాట్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కార్పొరేట్ వైద్యం

**అందించడమే ప్రభుత్వ లక్ష్యం**


లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందిస్తున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

కోటపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 08): పేదలకు కార్పొరేట్ స్థాయి లో వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రుక్మాపూర్ గ్రామంలో జరిగిన ఓ సమావేశంలో కోటపల్లి మండలంలోని నాలుగు గ్రామాల లబ్ధిదారులు సువర్ణ, సాయిబాబా గౌడ్, ఏ పద్మమ్మ, ఏ బిచ్చమ్మ, బి రమ్యల కు 87 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, మత్స్యశాఖ మాజీ అధ్యక్షులు బందయ్య ల తో కలిసి ఆయన పంపిణీ చేశారు.

# లబ్దిదారులకు చెక్కుల పంపిణీ


చెక్కులను అందజేస్తున్న దృశ్యం.

షామిర్ పేట,మేజర్ న్యూస్ (డిసెంబర్,08): తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తూముకుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, టీ.ఆర్. రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఈ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతుందని, ఇది వారి జీవితాల్లో మార్పును తీసుకురాగలదని తెలిపారు. లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం ద్వారా వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి పలువురు స్థానికులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై, ప్రభుత్వ పథకాలపై హర్షం వ్యక్తం చేశారు.

# నేడు మూడు చింతపల్లిలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**● మాజీ ఉపసర్పంచ్ వంగ వెంకటరమణారెడ్డి**



శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08): తెలంగాణ ఇచ్చిన అమ్మ సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా నేడు మూడు చింతలపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద ఉదయం 10 గంటలకు పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నామని, కావున మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల, గ్రామ,అధ్యక్ష, కార్యదర్శులు, అనుబంధ కమిటీ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని మూడు చింతలపల్లి గ్రామ ఉపసర్పంచ్ వంగా వెంకటరమణ రెడ్డి తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు కౌన్సిలర్ చందుపట్ల వెంకట్ రెడ్డి నివాళులు




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 08):ఘట్‌కేసర్‌లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్య పూలమాల కార్యక్రమంలో భాగంగా 87 వ వారం ఆదివారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కాగామాజీ మంత్రి– మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొనగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ ఎంపీపీ– మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మంద సంజీవరెడ్డి, ఎఫ్ఎస్ సిఎస్ మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అభయాంజనేయస్వామి ఆలయానికి హుండీ బహుకరణ

▶▶ రూ. **33800**లతో హుండీని ర్పాటుచేసిన సుద్దపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మా, తాజా మాజీ వార్డుసభ్యురాలు గ్యార మాధవి దంపతులు ▶▶ నేటి నుండి ఈనెల **11** వరకు అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్టాపనోత్సవాలు







మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 08): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో సోమవారం నుండి ఈనెల 11 వరకు విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలు జరుగనున్నాయి. స్వామివారి ఆలయ అభివృద్ధిని పురస్కరించుకొని గ్రామ మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మా, తాజా మాజీ 6వ వార్డుసభ్యురాలు గ్యార మాధవి దంపతులు 33వేల 800 రూపాయల సొంత నిధులతో హుండీని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ అభయాంజనేయస్వామి ఆలయాభివృద్ధికి తమవంతుగా హుండీని బహుకరించినట్లు తెలిపారు. ఈనెల 11వరకు నిర్వహించే స్వామివారి విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలకు భక్తులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆలయకమిటి, గ్రామనాయకుల ఆధ్వర్యంలో చేపట్టే ఉత్సవాల తొలిరోజు పూజా పర్యవేక్షకులు, గ్రామ పురోహితులు ఆదిత్యుని మహేందర్ శర్మ, ఆదిత్యుని సత్యనారాయణ శర్మల పర్యవేక్షణలో ఉదయం 9గంటలకు గణపతిపూజ, స్వస్తివాచనము, పంచగవ్యప్రాశన,ఋత్విగ్వరణం, రక్షాబంధనం,, దీక్షాధారణ, యాగశాల సంస్కారం, అఖండ దీపారాధన, మంటపారాధన, మూలమంత్ర జపములు, పారాయణం, సాయంత్రం 4గంటలకు అగ్నిప్రతిష్ట, అంకురార్పణ, జలాధివాసం, ప్రదోషపూజ కార్యక్రమాలు ఉంటాయని వారు వివరించారు. అదేవిధంగా ఈనెల 10న ఉదయం 9గంటలకు గణపతి ప్రార్థన, యాగశాల ప్రదక్షిణ, మంటప పూజలు, నవగ్రహ, పురుషసూక్త, శ్రీసూక్త, మన్యుసూక్త, సుదర్శన హోమాలు, ఉదయం 11గంటలకు ధన్యాధివాసము, మాధ్యాహ్నిక పూజ, సాయంత్రం 4గంటలకు ఏకారీతి కలశములతో మహాస్నపనము, రాత్రి 7గంటలకు పుష్ప సహిత శయ్యాధివాసము, ప్రదోషపూజ కార్యక్రమాలు ఉంటాయని మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మా, తాజా మాజీ వార్డుసభ్యురాలు గ్యార మాధవిలు వివరించారు. ఈనెల 11న ఉదయం 8గంటలకు గణపతి ప్రార్థన, యాగశాల ప్రదక్షిణ, మంటప పూజలు, గర్తన్యాసము, రత్న, బీజ, ధాతున్యాసములు, ఉదయం10గంటల 8 నిమిషాలకు అభయాంజనేయస్వామి, గణపతి, జ్ఞానసరస్వతి దేవతల యంత్రప్రతిష్ట, విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలు, మధ్యాహ్నం 1గంటలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. స్వామివారి ఉత్సవాలకు భక్తులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్, మాజీ వార్డుసభ్యురాలు కోరారు.

# ఘనంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులఆత్మీయ సమ్మేళనం



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08): మధుర స్మృతులుఅలనాటి..జ్ఞాపకాలు విద్యార్థి దశలో చేసిన అల్లరి... గురువులను ఆటపట్టించినతీరు... ఆపూర్వ విద్యార్థులు నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగారోజంతా గడిపారు. కందుకూరు మండలం ఆకులమైలారం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 2004-05 సంవత్సరానికి చెందిన 10 వ తరగతి విద్యార్థులు 20వసంతాలు పూర్తి అయిన సందర్భంగా కాకి సత్యనారాయణ గార్డెన్ లో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులుఒకరినొకరు పలకరించుకుంటూ.. గతంలో వారు చేసిన చిలిపి చేష్టలనుఅల్లరిపనులను గుర్తుకు తెచ్చుకుంటు మధురానుభూతిని పొందారు. కొంతమంది విద్యార్థులు వారి ఎదుగుదలకు కారణమైనా గురువులను గుర్తుచేసుకున్నారు. పంచుతూ పోతే తరిగేది ధనం పెరిగేది విద్యఅని అలాంటివిద్యను ఎంత మందికి పంచితే అంత గొప్ప" అని కొందరు గురువులుమాట్లాడారు. కొంత మంది విద్యార్థులు ఒకరికొకరు గుర్తు పట్టలేక అలాగే ఉండిపోయి కొన్ని క్షణాల అనంతరం గుర్తుకు వచ్చిన తర్వాత ఆలింగనం చేసుకుని.సంతోషాన్ని పంచుకున్నారు. కుటుంబాల గురించి కష్టసుఖాల గురించిసంతోషాలు చర్చించుకున్నారు. ప్రతి పూర్వ విద్యార్థి సమ్మేళనంలో తమభావాలను వ్యక్త పరిచారు. అనంతరం వారికి విద్యను బోధించిన గురువులనుఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలకు ఒక న్యాయం.. మీకో న్యాయమా..?

▶▶ కేసీఆర్ కుటుంబం తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలి ▶▶ బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ యాదవ్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 08) : గత పదేళ్ల కాలంలో కేసీఆర్ కుటుంబం తెలంగాణ సమాజంలో ఉన్న వ్యక్తుల పట్ల, వర్గాల పట్ల ఇష్టం వచ్చినట్లు మాట్లాడి వారి మనోభావాలను దెబ్బతీయలేదా.. చేయని తప్పుకు బీసీ ఎమ్మెల్యేను పట్టుకొని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం ఎంత వరకు సమంజసమని, బీసీలకు ఒకన్యాయం .. మీకో న్యాయమా అంటూ బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ యాదవ్ ప్రశ్నించారు. ఆదివారం పట్టణంలోని దేవిగ్రాండ్‌లో బీసీసేన జిల్లా ఉపాధ్యక్షుడు పసుపుల ప్రశాంత్‌తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు చెందిన బీసీ నాయకుడు, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను దూషిస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరించారు. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్, అతని కుటుంబ పాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకొని రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు పోలీసులను, జర్నలిస్టులను సామాజిక వర్గాల వారిగా ఇష్టానుసారంగా మాట్లాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. ముందు కేసీఆర్ కుటుంబం తెలంగాణ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబం పదేళ్ల కాలంలో చేసిన అరాచక పాలనను వివరిస్తూ మాట్లాడిన ఎమ్మెల్యే శంకర్ మాటలను కావాలని వీడియో కత్తిరించి అతనిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. నేటి ఆధునిక సమాజంలో కంప్యూటర్ యుగం వచ్చినప్పటికీ గొర్లు, బర్లు, ఈతచెట్లు, ఇస్త్రీ పెట్టెలు అంటూ కేసీఆర్, కేటీఆర్ మాట్లాడి బీసీల మనోభావాలు దెబ్బతీయలేదా అని వారు ప్రశ్నించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అండగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు దండుగా ఉన్నారని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై దుర్భాషలాడిన వారితో వెంటనే క్షమాపణ చెప్పించాలని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీసేన నాయకులు బుడ్డ నర్సింహ్మా, నరేష్, కుమ్మరి మల్లేష్, కుమ్మరి కృష్ణ, లక్ష్మణ్, సత్యం, శేఖరప్ప, రాజేందర్, అశోక్ గౌడ్, రాజు, లింగం యాదవ్, అభిలాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ



మణికొండ, మేజర్ న్యూస్(డిసెంబర్ 8): శీతాకాలంలో రోడ్లపై ఉండే పేదలకు ఇబ్బందిని తెలుసుకొని విఆర్4 యు గ్రూప్ మణికొండ ప్రాంతంలోని ఉన్న పేదలకు అలాగే సరోజిని కంటి ఆసుపత్రి వెయిటింగ్ ప్రాంతాలలో వేచి ఉన్న వారికి 80 దుప్పట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీ బాపుజీ మరియు సెక్రటరీ డి ఎస్ ఆర్ దాస్ ప్రసంగిస్తూ విఆర్4యు గ్రూపు గత 9 సంవత్సరాల నుండి మణికొండ మరియు తదితర ప్రాంతాలలో సామాజిక సంక్షేమ కార్యకలాపాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేంద్రరావు, ప్రదీప్‌రావు, ప్రభావతి, విజయలక్ష్మీ, రంగాచారి, శివరామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గాయపడ్డ విద్యార్థిని పరామర్శించిన ఎమ్మెల్యే



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 08) : శనివారం పట్టణంలోని మాంటెస్సోరి పాఠశాలకు చెందిన బస్సు అదుపుతప్పిన ఘటనలో గాయపడ్డ విద్యార్థి నందీశ్వర్‌ను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరామర్శించారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో విద్యార్థి చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆసుపత్రికి చేరుకొని యోగక్షేమాలపై ఆరా తీశారు. విద్యార్థి నందీశ్వర్‌కు మెరుగైన వైద్యం అందించాలని, బాలుడి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ విషయమై పాఠశాల యాజమాన్యంతో నేను చర్చిస్తానని, విద్యార్థి నందీశ్వర్ తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తనకు సమాచారం అందించాలని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, డైరెక్టర్ కర్ణాకర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ఎం.డి.ఇబ్రహీం, బాల్‌రాజ్ గౌడ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 08):మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ ఎస్విఆర్ గార్డెన్ లో నిర్వహిస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్లెం ఎల్లారెడ్డి సోదరుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి , కోఆప్షన్ సభ్యుడు గుండోజి రఘునందన్ చారి,అత్తాపురం శ్రీనివాసరెడ్డి, అరవింద్ గౌడ్, హరి గౌడ్,తిమ్మని గిరేష్, అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, సంరెడ్డి వెంకటరెడ్డి, ఏనుగు రామిరెడ్డి సిద్దాల బీరప్ప, పోరెడ్డి వెంకటరెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి

● స్కాలర్‌షిప్‌ల కొరకు ఆందోళన ● ఆర్. కృష్ణయ్య పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ● జాతీయ బీసీ సంఘం కార్య వర్గ సభ్యులు రాజ్ కుమార్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 7)రాష్టంలో రాష్ట్రంలోని లక్షలాదిమంది పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల స్కాలర్షిప్‌లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు ఈనెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్లు ఆర్డీవో కార్యాలయాలు ముట్టడి చేపడుతున్నామని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్ కృష్ణయ్య పిలుపులో భాగంగానే ఈనెల 10వ తేదీన తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ స్కాలర్షిప్ లని వెంటనే విడుదల చేయాలని తాండూర్ లో ఉన్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని గురుకుల పాఠశాలల్లో వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రాజ్ కుమార్ తెలిపారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

● ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎర్ర గోవింద్ తండాలో కాళికామాత, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక గిరిజన తండాలో చక్కటి వాతావరణంలో ఆలయాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఆలయ నిర్మాణం కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మాజీ ఎంపీపీ సత్య హరిశ్చంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తండావాసులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

● పూజకు హాజరైన కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ పరిధిలోని విహారిక కాలనీలో శ్రీ శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం సుంకర చేతన్ స్వామి, జ్ఞాన్ హర్ష స్వామి ఆధ్వర్యంలో కృష్ణారావు గురుస్వామి నేతృత్వంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హరి శంకర్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత పవిత్రంగా భక్తి శ్రద్ధలతో గణపతి పూజతో మొదలై సుబ్రహ్మణ్య స్వామి, అమ్మవారి పూజ, అయ్యప్ప స్వామి అభిషేకం నేత్ర పరువంగా సాగుతూ పదినెట్టంబడి పూజా చేస్తూ ,ప్రత్యేకంగా భక్తి గీతాలు ఆలపిస్తూ, భజనలతో అయ్యప్ప స్వామి నామ స్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోయింది.అనంతరం అయ్యప్ప స్వాములు అన్నప్రాసద వితరణలో పాల్గోన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కార్యదర్శి విజయ్ కుమార్, అశోక్ రెడ్డి, స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాజిగిరి - సర్కిల్‌లో మద్యం షాపుల అక్రమాలు

● పార్కింగ్ ఏర్పాట్లు నిల్... రహదారులపైనే వాహనాల పార్కింగ్ ● చిరు తిండ్ల బండ్లదారుల నుంచి అక్రమ వసూళ్లు ● పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు ● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాలు, ప్రజలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః మేడ్చల్ జిల్లాలోని మల్కాజిగిరి సర్కిల్‌లో అనేక మద్యం షాపులు నిబంధనలు అతిక్రమిస్తూ సిట్టింగ్ సెంటర్లలో అనుమతులకు విరుద్ధంగా అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఈ సిట్టింగ్ సెంటర్లు అనుమతులు లేకుండా వాటర్ బాటిల్ షాపులు, కూరాకు (బోటి, తలకాయ, చికెన్, మటన్), మిర్చి, భజ్జీ షాపులు, పాన్ షాపులు, చిప్స్ షాపులు నిర్వహిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నాయి. వైన్ షాపుల యజమానులు చిరువ్యాపారుల షాపులు ఒక్కొక్కరుణించి రోజుకు సుమారు రూ. 200 నుండి రూ. 1000 వరకు వసూలు చేస్తున్నాయి. ప్రజల నుంచి డబ్బు దోచుకుంటున్నాయి. మద్యం సేవించే వారికి కనీసం త్రాగునీటి సౌకర్యం కూడా ఏ ఒక్క షాపులో లేదు. సర్కిల్ లోని 88 షాపుల యజమానులు ఈ చిరుతిండి బండ్ల నుంచి ప్రతి రోజు సుమారు లక్షల రూపాయల అక్రమంగా అర్జిస్తున్నారనటంలో అతిశయోక్తి లేదు. ఈ వ్యవహారం చిరుతిండి బండ్ల దారులు, మద్యం వినియోగదారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తమౌతోంది. ఇక వైన్ షాప్స్ లు ప్రధాన రోడ్ల ఆక్రమణ వలన రోడ్డు ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. వైన్స్ షాప్స్ పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసుకోకుండా ప్రధాన రహదారులను ఆక్రమించటం మూలంగానే రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్న విషయం స్పటమౌతోంది.ఇంత జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ సీ.ఐ.లు, ఎస్సైలు, ఫుడ్ సేఫ్టీ అధికారులు వైన్ షాప్ పై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిట్టింగ్ సెంటర్ల నిర్వాహకులు నియమాలకు విరుద్ధంగా ఆహార పదార్థాలను విక్రయించటమే కాకుండా నాణ్యత లేని ఆహారం ప్రజలకు అందించడం వల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోంది.

**మల్కాజిగిరి సూపరింటెండెంట్ నవీన్ కుమార్ వివరణ:**

ఈ అక్రమాలపై మల్కాజిగిరి సర్కిల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న షాపుల పై తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే, అక్రమ ఆదాయ ఆరోపణలపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**ఫుడ్ సేఫ్టీ అధికారులు:**

జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు కూడా తమ బాధ్యతను నిర్వర్తించడంలో విఫలమవుతున్నారు. సిట్టింగ్ సెంటర్లలో ఆహార పదార్థాల విక్రయాలపై తనిఖీలు జరుపకపోవడం, ఆహార పదార్థాల నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా దిగజారడం వల్ల ప్రజల ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం ఉండే అవకాశం ఉంది. ప్రభుత్వ నిబంధనలు పాటించని షాపులను తక్షణమే మూసివేయాలని, ఆహార భద్రతా నిబంధనల అమలు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, మద్యం షాపుల నిర్వహణ అక్రమాలపై దర్యాప్తు జరిపేందుకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేయాలని ప్రజలు, పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మల్కాజిగిరి సర్కిల్‌లో మద్యం షాపుల అక్రమాలు ప్రజల ఆరోగ్యానికి పెను ముప్పుగా మారాయి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంపై బాధ్యత వహించి, వైన్ షాప్స్ అక్రమాలను అరికట్టాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.

# పేదింటి పెళ్లి కానుక కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

● మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు, మూడు చింతల పల్లి మండల తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్, తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి

షామిర్ పేట,మేజర్ న్యూస్(డిసెంబర్ 08)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపిల్లలకు ఎంతో భరోసా ఇస్తున్నాయని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు, మూడు చింతల పల్లి మండల తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి అన్నారు.ఆదివారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని శివ సాయి ఫంక్షన్ హాల్లో మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్లల పెళ్లికి ఆర్థిక సహాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ పథకాలు పేదింటి ఆడపిల్లల భవిష్యత్తుకు బలాన్నిస్తుంది. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, అని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజా ప్రోత్సాహంప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించబడుతోందని, ఈ పథకాల వల్ల పేద కుటుంబాల్లో పెళ్లిళ్లు ఆర్థిక సమస్యల కారణంగా ఆగిపోకుండా జరుగుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాల్ నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామిడి శశిధర్ రెడ్డి, యూసఫ్, కీసరి భానుచందర్, మూడు చింతల పల్లి మండల మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అవసరమైన సూచనసంక్షేమ పథకాల బలాన్ని ప్రతి కుటుంబం ఉపయోగించుకొని సామాజిక అభివృద్ధికి సహకరించాలని అధికారులు మరియు ప్రజాప్రతినిధులు సూచించారు. తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది.

# టిఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా విద్యా వైజ్ఞానిక సదస్సు మహాసభల వాల్ పోస్టర్

● ఆవిష్కరించిన పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః ఈనెల 14న పరిగి పట్టణంలో టిఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయాలని పరిగి శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి అన్నారు.ఆదివారం తన నివాసంలో జిల్లా మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ మహాసభల సందర్భంగా విద్యారంగం బలోపేతం కావడం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన సలహాలు, సూచనలు ఇచేలా చర్చలు జరపాలని కోరారు. ఆ దిశగా ప్రజా ప్రభుత్వం కచ్చితంగా అమలు జరిపేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ విద్యా వైజ్ఞానిక సదస్సులో జిల్లాలోని ఉపాధ్యాయులు, అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి రాములు, మహాసభల కన్వీనర్ వెంకటయ్య, జిల్లా నాయకులు మోహిజ్ ఖాన్, మల్లేష్, బుచ్చయ్య, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు దశరథ, శేఖర్, వెంకటేష్, జంగయ్య, సీనియర్ నాయకులు జైపాల్, బసప్ప శివరాజ్, అజ్మత్, శ్రీనివాస్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
9 డిసెంబర్ 2024

# చౌదరిగూడెం మండలానికి నవోదయ మంజూరు చేయించండి

**- నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేస్తే విద్య, ఉద్యోగ రంగంలో అభివృద్ధి - మండలానికి నవోదయ తెస్తే ఎంపీ అరుణమ్మకు పూల మాలలతో స్వాగతిస్తాం - విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వినతి**



జిల్లేడ్ చౌదరిగూడెం, డిసెంబర్ 8, (మేజర్ న్యూస్):మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గంలోనే వెనుకబడిన జిల్లేడ్ చౌదరిగూడెం మండలంలో నవోదయ విద్యాలయం ను ఏర్పాటు చేయాలని అందుకు ఎంపీ అరుణమ్మ కు అన్ని విధాలా సహాయ సహకారాలను కల్పిస్తామని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా, జిల్లేడ్ చౌదరిగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేరుకు మాత్రమే కొత్త మండలాన్ని ఏర్పాటు చేశారని కానీ ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించలేకపోయారని దింతో అభివృద్ధి అడగంటిపోయిందని వారు విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెనుక బడిన మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి తో సమీకృత ప్రభుత్వ కార్యాలయాలను మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు దక్కిందని వారు కొనియాడారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి నవోదయ విద్యాలయం మంజూరు చేయదానికి ఎంపీ అరుణమ్మ చేసిన కృషిని జిల్లేడు చౌదరిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుతునట్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం పేర్కొన్నారు. షాదనగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉమ్మడి కొందుర్గ్ మండలంలో 150 కోట్ల రూపాయల తో26 ఎకరాలలో ఇంటిగ్రేడేట్ పాఠశాల ను మంజూరు చేయడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. అంతే కాకుండా జిల్లేడ్ చౌదరిగూడెం మండలానికి అన్ని ప్రభుత్వ కార్యాలయ భవనాల కు నిధులు మంజూరు చేసారని పేర్కొన్నారు. గ్రామీణ మండలమైన జిల్లేడ్ చౌదరిగూడెం అటు మహబూబ్ నగర్ జిల్లాకు, ఇటు వికారాబాద్ జిల్లాల సరిహద్దు లో రంగా రెడ్డి జిల్లా కు చివరి కొనకు ఈ మండలం ఉండడంతో అభివృద్ధికి నోచుకోక అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడి పోయిందని వారు అన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం లోనే వెనుకబడిన గ్రామీణ మండలమైన జిల్లేడ్ చౌదరిగూడెం లో నవోదయ విద్యాలయం ను ఏర్పాటు చేయడానికి ఎంపీ అరుణ కృషి చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరారు. నవోదయ విద్యాలయం ఏర్పాటుకు షాదనగర్ బీజేపీ నాయకులతో పాటు చౌదరిగూడెం బీజేపీ నాయకులు ఎంపీ అరుణమ్మ ను కోరాలని డిమాండ్ చేశారు.

ఇప్పటి వరకు కేవలం పేపర్ పై మాత్రమే మండలంగా ఉన్న జిల్లేడు చౌదరిగూడెం ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కేంద్రం నుండి నిధులు మంజూరు చేయించి మండలంలో అభివృద్ధి పనులు చేపట్టాలని బీజేపీ నాయకులు అరుణమ్మ ద్వారా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిల్ల రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటనర్సింహ రెడ్డి, నాయకులు చెనిగారి నర్సింలు, వీరన్నపేట సలీం, జిల్లేడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బేక్కం శశిధర్, ఎస్సి సెల్ నాయకులు ఎర్రగడ్డ అశోక్, శ్రీను, నర్సింలు, వనంపల్లి గోపాల్ రెడ్డి, ఎదిర మాజీ సర్పంచ్ రాపోల్ బాల్ రాజ్, కాస్లాబాద్ మాజీ సర్పంచ్ గోపాల్, చేగిరెడ్డి ఘనాపూర్ మాజీ సర్పంచ్ శివమౌళి, ఎండి అన్వర్, వేణుగోపాల్, ఎస్టీ సెల్ నాయకులు చందునాయక్, నందు కుమార్, అలీ రాజేష్, ప్రభు తో పాటు పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణానికి రూ.20 లక్షల విరాళం

## రియల్టర్ సూరీకి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే



ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెంబరు 08) : షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వ కళాశాల నిర్మాణం కోసం కృతనిశ్చయంతో ఉన్నాడనే విషయం తెలుసుకున్న అతని స్నేహితుడు సూర్య డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన సూరి తన తండ్రి వెంకట సుబ్బయ్య జ్ఞాపకార్థంగా రూ.20 లక్షలను కళాశాల అభివృద్ధి కమిటీకి ఆన్‌లైన్ ద్వారా అందించారు. పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణంలో తానూ భాగస్వామి కావడం సంతోషంగా ఉందని, ఏ స్వార్థం లేకుండా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీసుకున్న నిర్ణయం ఎంతో గొప్పదని ఈ సందర్భంగా దాత సూరి మీడియాకు తెలిపారు. షాద్‌నగర్ చరిత్రలోనే వీర్లపల్లి శంకర్ చేపట్టిన ఈ కార్యక్రమం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తన స్నేహితుడైన సూరి ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణానికి విరాళం ఇచ్చిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అతడిని ప్రత్యేకంగా అభినందించారు. నవ సమాజ నిర్మాణం కోసం ఇలాంటి దాతలు, సామాజికవేత్తలు ఎంతో అవసరమని ఆయన అన్నారు.

# జాతీయ పురస్కారానికి గిరిజన ఆనిముత్యం లోకేందర్ చవాన్ ఎంపిక



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 08) : మండల పరిదిలోని బల్చులపల్లి గ్రామపంచాయతీ కొరికిరాల తండాకు చెందిన మూడవ లోకేందర్ చవాన్ ఎంపికయ్యారు. ఆదివారం ఆదరణ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే తెలుగు తేజం జాతీయ పురస్కారం పదో వార్షికోత్సవం సందర్భంగా 2024 సంవత్సరానికి కొలికిరాల తండాకు చెందిన మూడవత్ లోకేంద్ర చవాన్ ఎంపికయ్యారు. మారుమూల లంబాడి తండాలో నివసించే వ్యవసాయ కూలి మూడవతి కిషన్ సాలీల మొదటి కుమారుడు లోకేందర్ చవాన్ గత నాలుగు సంవత్సరాలుగా కవిత్వంపై మక్కువతో అనేక కవిత్వాలు రాస్తు ఉండేవాడు. తల కొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసి హైదరాబాదులో డిగ్రీ, పీజీ, బీఈడీ పూర్తి చేసి ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగం సంపాదించే వేటలో ఉండగా తాను రాసిన జాతి తెలుగు అనే కవిత్వానికి జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీలో ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కాపురంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలో లోకేందర్ చవాన్‌కు పురస్కారం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా మండలానికి చెందిన లంబాడి గిరిజన యువకుడు ఎంపిక కావడం పట్ల పలువురు నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, హర్షం వ్యక్తం చేస్తు కోకేందర్ చవాన్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతం పురస్కారాలు అందుకొని మండలానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకరావాలని పలువురు కొనియాడారు.జాతీయ పురస్కారం అందజేసిన వారిలోట్యాబ్లెట్ కింగ్ డాక్టర్ ఆలపాటి అడ్వైసింగ్ స్పెషలిస్ట్ పీవీ ఆంజనేయ కుమారి, చీఫ్ సూపర్డెంట్ సిటీ సివిల్ కోర్టు అక్క సి నారాయణస్వామి, ప్రిన్సిపల్ ఎంజె ఏపిబిసిడబ్ల్యూ ఆర్ విద్యాలయం వేటపాలెం, ఎంఎన్ బృందా రచయిత్రి కవయిత్రి సామాజిక సేవకురాలు, రంగిశెట్టి రమేష్ కవి రచయిత, డాక్టర్ యువి రత్నం జాతీయ చైర్మన్ తెలుగు కళా రత్నాలు సేవా సంస్థ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల వాల్ పోస్టల్ విడుదల

తలకొండపల్లి, మెజర్‌న్యూస్ (డిశంబర్ 08) : మండల పరిదిలోని రాంపూర్ గ్రామంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 12వ తారీకు నుండి 17వ తారీకు వరకు జరిగే బ్రహ్మోత్సవాల కార్యచరణ వాల్ పోస్టర్ ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ కాకి అమృత చేతుల మీదుగా ఆవిస్కారించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు సామి గౌడ్, జంగయ్య, ఆలయ ప్రధాన పూజారి నరసింహ చారి, మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి, మాధవాచారి, మల్లేష్, వెంకటేష్, శివ, షర్ఫుద్దీన్, విష్ణు, పాల్గొన్నారు.



# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూడాలి : మస్కు నర్సింహ



యాచారం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 8): అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్, యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పై అవగాహన, ఇళ్ల మంజూరీ విధానంపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు పథకం కింద ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, అర్హులైన పేదలందరూ పంచాయతీ ఆఫీసుల్లో, పంచాయతీ సిబ్బంది చెప్పినట్లుగా అప్లికేషన్లు చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల అవగాహన కమిటీగా ఏర్పడి, ఇందిరమ్మ ఇండ్లపై అవగాహన పెంచుకోవాలని, అర్హులు ఎవరు అనర్హులు ఎవరు అని గుర్తించి, అర్హులైన వారికే ఇండ్లు వచ్చే విధంగా ప్రజలకు సహకరించాలని, గ్రామాల్లో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లపై అవగాహన కల్పించే బాధ్యత అవగాహన సదస్సు తీసుకొని బాధ్యతగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్,ఎస్సీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిన్నోళ్ల మల్లేష్,బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నీలం వెంకటేష్, గడ్డం మల్లయ్య గూడ మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి,ఇందిరమ్మ ఇళ్ల కమిటీలుగా ఏర్పడిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివాజికి ఆధ్యాత్మిక సేవా పురస్కారం



కేశంపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 8):ప్రతినిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా జీవితంలో ఎన్నో విజయాలను సాధించవచ్చని శివాజీ అన్నారు.

అద్వైత చైత్యన జాగ్రతి ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం భగవద్గీత నిలయం హాబ్సిగూడ హైద్రాబాద్ లో కేశంపేట మండల కేంద్రానికి చెందిన మల్తూంకర్ శివాజి చేసిన ధార్మిక సేవా కార్యక్రమాలను గుర్తించి శివాజీ గారిని గీతవధాన కళానిధి గీతచార్య యండపల్లి మెహన్ రావు మరియు అద్వైత చైతన్య జాగృతి చైర్మన్ క్రూర దుర్గ రావు మల్తూంకర్ శివాజీ ని శాలువతో సన్మానించి ఆధ్మాత్మిక సేవా పురస్కారం మరియు ప్రశంస పత్రాన్ని అందజేశారు ఈసందర్భంగా శివాజీ మాట్లాడుతూ ప్రతినిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా జీవితంలో ఎన్నో విజయాలను సాధించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు భగవద్గీతను చదవాలని సూచించారు.

## రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గుడ్ల అర్జున్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(డిసెంబర్ 08) : గత సెప్టెంబర్ నెలలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో తుర్కయంజాల్ గ్రామానికి చెందిన గుడ్ల అర్జున్ రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియంమింతంలయ్యారం. ఈ సందర్బంగా అర్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఓటింగ్ ద్వారా యువ నాయకులను ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.గత 15 సంవత్సరాలుగా పార్టీని నమ్ముకొని పని చేస్తున్న తనకు మద్దతు తెలిపి, ఓటు వేసిన యువతి, యువకులందరికి, పార్టీ నాయకులందరికి ధన్యవాదములు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం పని చేస్తానని స్పష్టం అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి నిరుపేద కుటుంబానికి చేరే విధంగా కృషి చేస్థానని తెలిపారు.

# దళిత భూముల్లో అక్రమ నిర్మాణాలు ఎలా వెలిశాయి



- ఆక్రమణ దారులపై చర్యలేవీ...? ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం
- పేద దళితులకు యధావిధిగా భూములు ఇవ్వాలని
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్





శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08) : గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కోట్లవిజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శంషాబాద్ మండల పరిధిలోని సాతంరాయి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్-17లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 35 మంది దళితులకు కోళ్ల పెంపకం కోసం మినీ సెడ్ల నిర్మాణం చేసుకోవడం కోసం ప్రభుత్వం 2 ఎకరాల భూమిని కేటాయించింది. అందులో అందులో కొన్ని ఏళ్ల పాటు దళిత రైతులు షెడ్యూల్ ఏర్పాటు చేసుకొని కోళ్ల పెంపకం చేపట్టి తద్వారా జీవనోపాధి పొందారు. అయితే శాతం రాయి గ్రామంలో రోజురోజుకు నిర్మాణాలు పెరగడంతో ఆ పోటరీ ఫారాలు గ్రామానికి అనుకొని ఉండడంతో గ్రామ వాసులకు ఆ పౌల్ట్రీ షెడ్ ల ద్వారా దుర్వాసన ఈగలు వచ్చి గ్రామం కాలుష్యం జరుగుతుందని గతంలో ఫిర్యాదులు చేయడంతో కోళ్ల పెంపకం దళిత రైతులు ఆపేశారు. అప్పటినుండి ఆ షెడ్లు అలాగే ఉండి భూమి పూర్తిగా ఖాళీగా ఉండడంతో... ఆరేళ్ల క్రితం మాజీ ప్రజాప్రతినిధి కుమారుడు, ఓ ప్రభుత్వ ఉద్యోగి అందులోని 15 మందికి సంబంధించిన స్థలాలను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం విక్రయించారని ఆరోపిస్తూ. .. టీపీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్ తదితరులు ఎస్సీ కార్పొరేషన్కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్తో కలిసి చైర్మన్ ఆ భూములను పరిశీలిం చారు. దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన భూములను అమ్మడంగాని కొనడంగాని రెండు కూడా నేర మేనన్నారు. దీనిపై పూర్తిస్థాయి ప్రభుత్వం విచారణ చేపట్టాలని తహసీల్దార్ రవీందర్ దత్తుకు ఆయన సూచించారు. ఈ భూముల క్రయవిక్రయాలకు పాల్పడ్డ వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అన్నారు. ఈ భూమిలో నిర్మాణలు సైతం ఎలా నిర్మిస్తారో ప్రభుత్వం ప్రజలకు తెలపాలని జలపల్లి నరేందర్ డిమాండ్ చేశారు. ఈ భూములో నిర్మాణలకోసం శంషాబాద్ గ్రామపంచాయతీ తోపాటు నూతనంగా ఏర్పడిన శంషాబాద్ మున్సిపాలిటీ అధికారుల నుండి ఎలాంటి నిర్మాణ అనుమతులు లేకుండా ఎలా నిర్మాణాలు చేపడతారని ఆయన అన్నారు. ఇంత భారీ ఎత్తున నిర్మాణాలు జరుగుతుంటే శంషాబాద్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కానీ మున్సిపల్ కమిషనర్ గాని ఎలా చూస్తూ ఊరుకున్నారని జలపల్లి నరేందర్ ఆరోపించారు. మీరేమైనా నిర్మాణాల కోసం అనుమతులు ఇచ్చారా అని ప్రశ్నించగా... మా దగ్గర నుండి ఎలాంటి నిర్మాణాన్ని ఇవ్వలేదని మున్సిపల్ అధికారులు తెలియజేశారు. మరి ఎలా ఈ దళితులకు కేటాయించిన భూముల్లో నిర్మాణాలు చేపట్టారని ప్రశ్నించారు. దళితులకు కేటాయించిన భూముల్లో ఎలా నిర్మాణాలు చేపడతారని ఎస్సీ, కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్లు రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. శాతం రాయిలో దళితుల అభివృద్ధి కోసం గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కేటాయించిన భూముల్లో రియల్ ఎస్టేట్ చేసి అమ్ముకుని లాభపడిన వారిపై ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం డిమాండ్ చేశారు. ఆ భూములు దళితులకే కేటాయించాలని ప్రభుత్వానికి సూచించారు.

## ఘట్కేసర్ రైల్వే వంతెన నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసి తీరుతుంది

### ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 08):ఘట్కేసర్ రైల్వే వంతెన నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసి తీరుతుందని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్ పేర్కొన్నారు. మంత్రిగా ఉండి వంతెనను పూర్తి చేయని మల్లారెడ్డి దీక్ష చేపడుతున్న వారికి సంఘీభావం తెలపడం సిగ్గుచేటు అన్నారు.ఆదివారం సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూబిఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో ఇక్కడి ఆ పార్టీ నాయకులు మతిభ్రమించి వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. అధికారంలో ఉన్న పదేళ్లలో బ్రిడ్జ నిర్మాణం పూర్తి చేయించాలనే సోయిలేని కొందరు వ్యక్తులు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరాహార దీక్షతో అప్రతిష్ట పాలు చేయాలని చూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు మంత్రిగా ఉన్న మల్లారెడ్డి బ్రిడ్జి నిర్మాణం పై నిర్లక్ష్యం వహించి ఎన్నికల ముందు సొంత డబ్బుతో నిర్మాణం పూర్తి చేయిస్తానని ఇక్కడి ప్రజలకు హామీ ఇచ్చి ఓట్లు దండుకున్నాడని, బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తానని ఒప్పుకున్న మల్లారెడ్డి ప్రజలను నమ్మించేందుకు పనులు చేయించి అర్ధంతరంగా వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా నిరాహార దీక్ష చేస్తున్న వారికి సంఘీభావం తెలపడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక అగ్ర నాయకత్వం బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సాధించారని, ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు. ప్రజలు వాస్తవాలను గ్రహించాలని ఆయన కోరారు.

## మహా పడిపూజలో ఎమ్మెల్యే మల్లారెడ్డి



ఘట్కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 08):ఘట్కేసర్ శివారెడ్డిగుడాలోని దండ్లగడ్డ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో శ్రీ ధర్మశాస్త్ర సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారంనిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి సామూహిక మహా పడిపూజ కార్యక్రమానికి మాజీ మంత్రి-మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మంద సంజీవరెడ్డితో కలిసి పూజలు చేశారు.

## యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిని సత్కరించిన కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు



మాడ్గుల, మేజర్న్యూస్ (డిసెంబర్ 08): మాడ్గుల మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గాదెమోని జగదీశ్వర్ గౌడ్ను ఆదివారం ఇర్విన్ గ్రామకమిటి అధ్యక్షులు పాలకూర్ల శ్రీనివాస్గౌడ్ సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదెమోని శంకరయ్య, య, రామచంద్రి, జంగయ్య, అలేందర్, సురిగి యాదయ్య, అల్లె మల్లయ్య, జంగయ్య, గాదెమోని చందు తదితరులతో కలిసి యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన జగదీశ్వర్గౌడ్ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్కాష్ రాకెట్ అసోసియేషన్ అధ్యక్షునిగా బి.రవి




మహేశ్వరం, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 08): తెలంగాణ స్కాష్ రాకెట్ అసోసియేషన్ ఎన్నికల్లో బి రవి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2024 మరియు2028 కాలానికి గాను నిర్వహించారు. ఎన్నికల పర్యవేక్షకులుగా స్కాష్ రాకెట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి పి. మురళీధరన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రంగారెడ్డి జిల్లా డిఎస్డివో వెంకటేశ్వరరావు విచ్చేశారు. అన్ని పోస్టులకు ఒకే నామినేషన్ రావడంతో ఏకగ్రీవ ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బి రవి మాట్లాడుతూ... స్కాష్ క్రీడను రాబోయే రోజుల్లో అసోసియేషన్ సభ్యుల సహకారంతో రాష్ట్రంలో విస్తృతంగా ప్రమోట్ ప్రమోట్ చేయాలని, పాఠశాల, కళాశాల స్థాయిలో ఈ క్రీడకు సంబంధించిన టాలెంట్ హంట్ నిర్వహించి ప్రతిభ గల స్క్వాష్ క్రీడాకారులను గుర్తించి వారికి సరైన శిక్షణను అసోసియేషన్ ద్వారా అందించి రాష్ట్రానికి మరియు దేశానికి ప్రాతినిధ్యం వహించేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్



తలకొండపల్లి, మేజర్న్యూస్ (డిశంబర్ 08) : తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ, మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ కుమారుడు డాక్టర్ అనిల్, డాక్టర్ భావనల వివాహ రిసెప్షన్కు మండల మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ నాయకులు సిఎల్ శ్రీనివాస్యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, జనార్దన్ రెడ్డి, నరోత్తం రెడ్డి, శంకర్, దర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ నాయక్, లక్ష్మీనారాయణ గౌడ్, బాలకుమార్ గౌడ్, నరేందర్ గౌడ్, బ్రహ్మ చారి, పర్వతాలు యాదవ్, తిరుపతి రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## 10న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ కమిషన్ అందుబాటులో ఉంటుంది

### బిఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ

శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08) : తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలను (ఏబీసీడీ) వర్గీకరణ చేయడంలో భాగంగా ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించుటకు గాను వర్గీకరణ కోసం నియమించబడ్డ కమిషన్ వివిధ జిల్లాలలో పర్యటిస్తూ డిసెంబర్ 10వ తేదీన ఉదయం 11 గంటలకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయా లో కమిషన్ అందుబాటులో ఉంటుంది డిసెంబర్ 11వ తేదీ ఉదయం 11 నల్గొండ కలెక్టర్ కార్యాలయంలో కమిషన్ ప్రజల యొక్క విజ్ఞప్తి తీసుకోవడానికి అందుబాటులో ఉంటుంది 12వ తేదీ ఉదయం 11 గంటలకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమిషన్ ప్రజలకు అందుబాటులో ఉంటుంది కాబట్టి దయచేసి ఆయా జిల్లాల ప్రజలు ఎస్సీ వర్గీకరణ కోసం మీ మీ అభిప్రాయాలను తెలియజేయడం కోసం ఆయా తేదీలలో ఆయా సమయాలలో ఆయా కలెక్టర్ లో కమిషన్ అందుబాటులో ఉంటుంది కాబట్టి మీరు సద్వినియోగం చేసుకోవాలని.. ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ తెలిపారు.



## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

శామీర్పేట్, మేజర్న్యూస్ (డిసెంబర్ 08)ః గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శామిర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం లభ్యమైంది. ఈ సంఘటన శామిర్ పేట మండలం పొన్నాల్ గ్రామంలోని సైమన్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సమీపంలో జరిగింది. స్థానికులు వ్యవసాయ పొలంలో మృతదేహం కనిపించడంతో 100కు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శవ పంచనామ నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు:వయస్సు: సుమారు 45 సంవత్సరాలుదుస్తులు: మెరూన్ రంగు షర్టు, నీలం రంగు ప్యాంటుఈ వ్యక్తి గురించి సమాచారం ఉన్నవారు శామిర్ పేట పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేర కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# విఆర్ఎ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని స్పీకర్‌కు వినతి



వికారాబాద్, మేజర్న్యూస్ (డిసెంబర్ 08)ః విఆర్ఎ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను విఆర్ఎ జెఎసి జిల్లా నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గత ప్రభుత్వం విఆర్ఎ వ్యవస్థను ఇతర శాఖలలో విలీనం చేసిందని చెప్పారు. జీవో నెం. 81 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్ఏలకు పే స్కేల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. 80 రోజులు వీఆర్ఏలు ధర్నా చేయగా వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి జీవో నెం.81,85ను విడుదల చేసిందన్నారు. ఈ జీవో ప్రకారం విఆర్ఎ లు గా విధులు నిర్వహిస్తున్న వారిని ఇతర శాఖలకు బదిలీ చేసిందని, కానీ వయసు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించలేదన్నారు. దీనితో పాటుగా పని చేయిస్తూ 16 నెలలుగా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వీఆర్ఏ ల వారసులకు ఉద్యోగాల ఉత్తర్వులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. వీఆర్ఏ వ్యవస్థను బలోపేతం చేసేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ...సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. స్పీకర్ ను కలిసిన వారిలో విఆర్ఎ జెఎసి అధ్యక్షులు పూజారి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి సంగమేశ్వర్ తదితరులు ఉన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేత



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 08):మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్‌కేసర్, కీసర, మేడిపల్లి మండలాలకు చెందిన 407 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు ఘట్‌కేసర్‌లోని నారాయణ గార్డెన్‌లో ఆదివారం స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి హాజరై మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్‌తో కలిసి చెక్కులను అందజేశారు. పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని, ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని పట్నం మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అమెజాన్ బంపర్ ఆఫర్ కొడంగల్ వాసికి రూ.2 కోట్ల వేతనం



**అమెజాన్‌లో రూ.2 కోట్ల వేతనంతో ఉద్యోగం సాధించిన అర్బాజ్‌ఖాన్ ఖురేషీ**

కొడంగల్, డిసెంబరు 8 (మేజర్ న్యూస్): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామానికి చెందిన అర్బాజ్ ఖాన్ ఖురేషీ అమెజాన్‌లో రూ. 2కోట్ల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించాడు. అమెరికాలోని అప్లాయిడ్ సైంటిస్టుగా రూ. 2 కోట్ల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించి అందరికీ స్ఫూర్తిగా నిలిచాడు. 2019లో ఐఐటీ పాట్నాలో కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తి చేసిన అర్బాజ్‌ఖాన్ 1980–1990 వరకు కొడంగల్ నియోజకవర్గంలో ఆర్ఎంపీ వైద్యుడిగా సేవలు అందిం చాడు. బీటెక్ మూడో సంవత్సరంలో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ మెషీన్ లెర్నింగ్‌లో గేల్‌దియాస్ దగ్గర మూడు నెలల ఇంటర్న్‌షిప్ చేసినట్లు తెలిపారు. అనంతరం బెంగుళూర్‌లోని మైక్రోసాఫ్ట్ రీసెర్చ్‌లో రెండు సంవత్సరాలు పని చేసి యుఎస్‌లోని యుయంఏఎస్ఎస్ నుంచి 2023లో ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మెషీన్ లెర్నింగ్‌లో ఎంఎస్ పట్టా పొందాడు. ఎంఎస్‌లో ప్రతిభ కనబర్చడంతో ప్రముఖ ఐటీ సంస్థ గూగుల్‌లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం కల్పించడంతో నేడు (సోమవారం) ఉద్యోగంలో చేరనున్నట్లు అర్బాజ్‌ఖాన్ తెలిపారు. అమెరికాలో రూ. 2 కోట్ల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించడం పట్ల వెనకబడిన కొడంగల్ నియోజకవర్గ యువతకు స్ఫూర్తిగా నిలిచాడని ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# అంబేద్కర్‌కు న్యాయవాది అంకం సురేష్ యాదవ్ నివాళులు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 08): అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలోఘట్‌కేసర్ లోని అంబేద్కర్ విగ్రహానికి 191వ వారం నిత్య పూలమాల కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రముఖ న్యాయవాది అంకం సురేష్ కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అరుణ్, రాందాస్, శ్రీనివాస్, నర్సింగ్ రావు, ఇ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి వేలాదిగా తరలిరండి

- నియోజకవర్గ జేఏసీ నాయకులు బోసుపల్లి ప్రతాప్
- మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు
- మండలలో ఆత్మీయ సమ్మేళన వాల్ పోస్టర్ విడుదల



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08) : రేపు ఇబ్రహీంపట్నంలోని శాస్త్రా గార్డెన్ లో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళన సభకు మాదిగలంతా రాజకీయాల కతీతంగా వేలాదిగా తరలిరావాలని నియోజకవర్గ జేఏసీ నాయకులు బోసుపల్లి ప్రతాప్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో మాదిగల ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని కోరుతూ.. వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదిగల ఆత్మీయ సమ్మేళన సభకు ముఖ్యఅతిధులుగా ఎంఆర్‌పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, మాదిగ మేదావులు హాజరు అవుతున్నారని తెలిపారు. ఆత్మీయ సమ్మేళన సభ ద్వారా జాతి ఐక్యతను చాటాలన్నారు. మండలంలోని గ్రామాల వారిగా భారీగా తరలిరావాలని కోరారు. మాజీ ప్రజా ప్రతినిధులు, మేదావులు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, జాతి బిడ్డలందరూ హాజరు కావాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ వెంటనే అమలు చేయాలని, వర్గీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి మాదిగలంతా ఐక్యంగా పార్టీలకతీతంగా పాల్గొని వర్గీకరణ సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్, ఉపాధ్యక్షులు పల్లాటి యాదయ్య, ఏర్పుల మల్లేష్, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు పల్లాటి సుధాకర్, రాష్ట్ర నాయకులు కాళ్ల జంగయ్య, జేఏసీ మండల నాయకులు శివరాల పాండు, పంది రవి, ముత్యాల శివ కృష్ణ, ఆకారపు కృష్ణ, పల్లాటి శ్రీనివాస్, మంగళారం నాగరాజు, వంగల బుగ్గరాములు, గ్యార జగదీష్, పంతంగి రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారుల సర్వే పరిశీలన...



మణికొండ, మేజర్ న్యూస్(డిసెంబర్ 8)ః మణికొండ మున్సిపల్‌లోని చిత్రపురి ఎల్‌ఐజి మరియు కుతుబ్ శా ఎన్‌క్లేవ్ కాలనీలోని ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ నుండి వాహనాలు తీసుకెళ్లాలి : పట్టణ సీఐ విజయ్ కుమార్

షాద్‌గర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 08) :

షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఎంతో కాలంగా ఉన్న వాహనాలను వాటి యజమానులు తీసుకువెళ్లాలని పట్టణ సీఐ విజయ్ కుమార్ కోరారు. ఆదివారం పట్టణ సీఐ విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఏవైనా ప్రమాదాలు జరిగినపుడు పోలీసులు సదరు వాహనాలను తీసుకువచ్చి పోలీస్ స్టేషన్‌లో పెట్టడం జరుగుతుందన్నారు. ఇలా తెచ్చిన సుమారు పది ద్విచక్ర వాహనాలు ఏళ్ల తరబడిగా షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లోనే ఉన్నాయని, యజమానులు ఆ వాహనాలను తీసుకువెళ్లాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకపోవడంతో వాటి యజమానుల వివరాలు సమగ్రంగా తెలియడం లేదని, వాహనాలు తుప్పుపట్టి పోతున్నాయని అన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో అందించి వాటిని తీసుకువెళ్లాలని ఆయన కోరారు.

